క్లుప్తంగా

బీజేపీని పటిష్టం చేయాలి



పెర్కిట్: బీజేపీని మరింత పటిష్టం చేసి, రానున్న పంచాయతీ ఎన్నికల్లో విజయం సాధించాలని పార్టీ జిల్లా కార్యదర్శి గంగోని సంతోష్ అన్నారు. ఆలూర్‌లో శనివారం బీజేపీ క్రియశీల సభ్యత్వ నమోదు కార్యక్రమంపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలన్నారు. పార్టీ మండలాధ్యక్షుడు కొత్తూర్ గంగాధర్, బండారి యాదగిరి, మహేష్, ప్రళయ తేజ, హరీష్, మల్లయ్య, పోశెట్టి, నగేష్, రవికుమార్, కిసాన్ పాల్గొన్నారు.

కరపత్రాల ఆవిష్కరణ



నందిపేట్(ఆర్మూర్): మండల కేంద్రంలో శనివారం 'మతోన్మాద వ్యతిరేక సదస్సు' కార్యక్రమ కరపత్రాలను సీపీఐ ఎంఎల్, న్యూడెమోక్రసీ నాయకులు ఆవిష్కరించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. సీపీఐ ఎంఎల్, న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో ఆదివారం నిజామాబాద్ జిల్లా కేంద్రంలో జరిగే మతోన్మాద వ్యతిరేక సదస్సును జయప్రదం చేయాలని ప్రజలను కోరారు. నాయకులు దాసు, వేల్పూర్ భూమయ్య, సూర్యశివాజీ, అబ్దుల్, కృష్ణగౌడ్, సాయరెడ్డి, చాంద్‌పాష, శంకర్‌గౌడ్ పాల్గొన్నారు.

సింహ గర్జనకు తరలిరండి



బోధన్: ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా మాల, ఉపకులాల సంఘాల నేతృత్వంలో డిసెంబర్ 1న హైదరాబాద్ జరుగనున్న మాలల సింహగర్జనకు తరలి రావాలని మాల మహానాడు జిల్లా, డివిజన్ ముఖ్య నాయకులు పిలుపునిచ్చారు. పట్టణంలో శనివారం డివిజన్ స్థాయి సంఘ ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. సభకు డివిజన్ నుంచి పెద్ద సంఖ్యలో మాల, ఉపకులాల బంధువులు, విద్యార్థులు, ఉద్యోగులు, మేధావులు అధిక సంఖ్యలో వెళ్లనున్నట్లు తెలిపారు. నాయకులు అలుక కిషన్, ఉదయ్‌కుమార్, దేవిదాస్, నాగరాజు, ఎల్లం, దేవయ్య, తుకారాం, మిర్జాపూర్ సాయన్న, కృష్ణ, బాల్‌రాజ్ పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో పలువురి చేరిక




మోర్తాడ్: భీమ్‌గల్ మండలం చేంగల్ మాజీ సర్పంచ్ కట్కం గంగారెడ్డి, మరికొందరు ఇతర పార్టీల నాయకులు శనివారం కాంగ్రెస్‌లో చేశారు. వారికి కాంగ్రెస్ పార్టీ బాల్కొండ నియోజకవర్గం ఇన్‌చార్జి ముత్యాల సునీల్‌రెడ్డి పార్టీ కండువాలు వేసి, కాంగ్రెస్‌లోకి ఆహ్వానించారు. నాయకులు వసంత్, జీవన్, కన్నె సురేందర్, కుంట రమేష్, జేజే నర్సయ్య, అనంత్ రావు తదితరులు పాల్గొన్నారు.

ప్రతి మహిళ సంఘంలో చేరాలి



కమ్మర్‌పల్లి: మండలంలోని కోనసముందర్‌లో శనివారం ఐకేపీ ఆధ్వర్యంలో మహిళా సంఘాల్లో చేరాలని ఇంటింటికి వెళ్లి బొట్టు పెట్టి మహిళలను ఆహ్వానించారు. 18 సంవత్సరాల నుంచి వివాహితురాలైన లేదా ఒంటరి స్త్రీగా ఉన్న ప్రతి మహిళ విధిగా మహిళా సంఘంలో చేరాలని కోరారు. ఐకేపీ మహిళలకు ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల గురించి వివరించారు. ఏపీఎం కుంట గంగాధర్, సీసీ వర్ధం శ్రీనివాస్, గ్రామ సమాఖ్య అధ్యక్షురాలు పోతనక మౌనిక, వీవోఏలు బాలమణి, లత, నయన పాల్గొన్నారు.

రహదారికి మరమ్మతులు



వేల్పూర్: మండలంలోని పడగల్ రోడ్డుకు స్థానిక వీడీసీ సభ్యులు శనివారం మరమ్మతులు చేయించారు. హైవే నుంచి గ్రామం వరకు గల మూడు కిలోమీటర్ల రోడ్డు భారీ వర్షాలకు ధ్వంసమైంది. దీంతో నిత్యం వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడేవారు. సమస్యను అధికారులకు విన్నవించిన ఎవరూ పట్టించుకోలేదు. ఈక్రమంలో వీడీసీ సభ్యులు మొరం పోయించి గుంతలను పూడ్పించి, బాగు చేయించారు. ప్రయాణికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

శిథిలావస్థలో గ్రంథాలయం

- పోచంపాడ్ గ్రామంలో ప్రాజెక్ట్ నిర్మాణ కాలంలో ఏర్పాటు
- ఇప్పటికీ మరమ్మతులు చేపట్టని సంబంధిత అధికారులు



పోచంపాడ్‌లో శిథిలావస్థలో ఉన్న గ్రంథాలయం

బాల్కొండ: శ్రీరాంసాగర్ ప్రాజెక్ట్ కాలనీలోని గ్రామీణ గ్రంథాలయం శిథిలావస్థకు చేరుకోవడంతో పాఠకులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ప్రాజెక్ట్ నిర్మాణ కాలంలో రేకుల షెడ్డుతో నిర్మించిన ఇరుకు గదిలోనే గ్రంథాలయం ఇప్పటికీ కొనసాగుతుంది. శ్రీరాంసాగర్ ప్రాజెక్ట్ కాలనీ అంటే దాదాపుగా ప్రభుత్వ ఉద్యోగుల కాలనీగా చెప్పుకోవచ్చు. గ్రంథాలయంలో పుస్తక పఠనం చేసే వారిలో ఎక్కువగా ఉద్యోగులే ఉంటారు. గ్రంథాలయాన్ని ఏర్పాటు చేసిన అధికారులు, సౌకర్యాలు కల్పించడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారు. భవనం నిర్మించి ఏళ్లు గడిచిపోవడంతో రేకులు పగిలిపోయి వర్షం వస్తే ఊరుస్తుంది. అంతేకాకుండ ఇరుకు గది కావడంతో నలుగురు కూర్చుంటే స్థలం ఉండని దుస్థితి ఉంది. గ్రంథపాలకుడు కూడ గత ఆరేళ్లుగా లేకపోవడంతో తాత్కాలిక గ్రంథపాలకుడితో నిర్వహణ చేపడుతున్నారు. పాత బాల్కొండ మండల పరిధిలో ప్రధాన గ్రంథాలయం బాల్కొండలో ఉంది. గ్రామీణ గ్రంథాలయాలు వన్నెల్(బి), ముప్కాల్, ఎస్సారెస్పీ కాలనీలో ఉన్నాయి. కానీ ఎక్కడ చూసిన ఇదే పరిస్థితి ఉంది. ప్రధాన గ్రంథాలయంలో కూడ పూర్తి స్థాయి గ్రంథపాలకుడు లేడు. ఇన్‌చార్జి గ్రంథపాలకుడుతోనే కొనసాగుతుంది. గ్రంథాలయ భవనాలు ఇరుకుగా శిథిలావస్థలో ఉన్నాయి. గ్రంథాలయాల్లో నూతన పుస్తకాలు తీసుకురావడమే మానేశారు. దీంతో ఉన్న పుస్తకాలతోనే కుస్తీ పట్టి రావల్సి వస్తుందని పాఠకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి గ్రంథాలయం అభివృద్ధిపై దృష్టిసారించి, సమస్యలు పరిష్కరించాలని పాఠకులు కోరుతున్నారు.

గ్రంథ పాలకుడిని నియమించాలి



పోచంపాడ్ శాఖ గ్రంథాలయంలో వెంటనే గ్రంథపాలకున్ని నియమించాలి. ప్రస్తుతం పోటీ పరీక్షలకు అవసరమైన పుస్తకాలను గ్రంథాలయంలో అందుబాటులో ఉంచాలి. ఎలాంటి సౌకర్యాలు లేకపోవడంతో పాఠకులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

– సజ్జత్ అలీ, స్థానికుడు

నూతన భవనం నిర్మించాలి



పోచంపాడ్‌లో శాఖ గ్రంథాలయం ప్రస్తుతం రేకులషెడ్డు భవనంలో కొనసాగిస్తున్నారు. నలుగురు కూడ కూర్చునే పరిస్థితి లేదు. పాలకులు, ఉన్నత అధికారులు స్పందించి వెంటనే గ్రంథాలయానికి నూతన భవనం నిర్మించాలి.

– నగేష్, స్థానికుడు, పోచంపాడ్

అన్ని వర్గాలకు ప్రభుత్వం చేయూత



ఘన్‌పూర్‌లో మత్స్య సహకార సంఘ భవనాన్ని ప్రారంభిస్తున్న పోచారం శ్రీనివాస్‌రెడ్డి



కోటగిరిలో పూజలు చేస్తూ..

- బాన్సువాడ ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారు పోచారం శ్రీనివాస్‌రెడ్డి

వర్ని: అన్ని వర్గాల ప్రజల అభివృద్ధికి ప్రభుత్వం చేయూతనందిస్తుందని రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారుల, బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. చందూర్ మండలం ఘన్‌పూర్ గ్రామంలో శనివారం ఆయన మత్స్య పారిశ్రామిక సహకార సంఘం నూతన భవనాన్ని ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. కులవృత్తులను ప్రోత్సహించడంలో భాగంగా చెరువుల్లో ఉచితంగా చేప పిల్లలను ప్రభుత్వం విడుదల చేస్తుందన్నారు. ఈ అవకాశాన్ని మత్స్యకారులు సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా ఎదగాలని సూచించారు. అలాగే వర్ని మండలంలోని సేవాలాల్ తండాకు చెందిన పలువురు డబుల్ బెడ్‌రూం ఇళ్ల లబ్ధిదారులకు ఆర్థికసాయం చెక్కులను ఎమ్మెల్యే శ్రీనివాస్‌రెడ్డి పంపిణీ చేశారు. నాయకులు లాలా బోయి, నాయకులు సాయి రెడ్డి, గంగారాం, అంబర్ సింగ్ పాల్గొన్నారు.

లోక కల్యాణార్థం ఆలయాలు

రుద్రూర్: ఆలయాల నిర్మాణాలు చేపట్టి భక్తిశ్రద్ధలతో విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమాలు నిర్వహించడం లోక కల్యాణార్థం కోసమేనని రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహదారు, బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. కోటగిరిలో శ్రీసాయి, అయ్యప్ప ఆలయంలో విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవంలో భాగంగా శనివారం నిర్వహించిన యాగశాల ప్రవేశం కార్యక్రమానికి ఆయన హాజరై పూజలు చేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. కోటగిరి నాటి నుంచి ఆధ్యాత్మిక గ్రామమని, ఇక్కడి జనం భక్తి భావన కార్యక్రమాల్లో ముందుంటారని అన్నారు. వెంకటేశ్వరశర్మ, ఆలయ ట్రస్ట్ చైర్మన్ పోల విఠల్‌రావ్, శివరామ కృష్ణయ్య, విండో చైర్మన్ కూచి సిద్దు, మాజీ సర్పంచ్ బీర్కూర్ గంగాధర్ పాల్గొన్నారు.

ప్రభుత్వ స్థలాలను కబ్జా చేస్తే ఊరుకోం

- ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్‌రెడ్డి
- పట్టణంలోని వివాదాస్పద స్థలం పరిశీలన



ఆర్మూర్‌లోని జర్నలిస్టు కాలనీలో స్థలాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే పైడి రాకేష్‌రెడ్డి

ఆర్మూర్: ప్రభుత్వానికి చెందిన స్థలాలను కబ్జా చేసేఊరుకోబోమని ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేశ్ రెడ్డి అన్నారు. పట్టణంలోని జర్నలిస్టు కాలనీలో వివాదాస్పద స్థలంలో ఆక్రమణలు జరుగుతున్నాయనే ఆరోపణలు రావడంతో శనివారం ఆయన మున్సిపల్ కమిషనర్ రాజు, తహసీల్దార్ గజానంద్‌ను వెంటబెట్టుకొని సందర్శించారు. తనకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా బస్టాండ్ ముందర ఫుట్‌పాత్‌పై ఆక్రమణలు తొలగించడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ట్రాఫిక్ సమస్య ఉత్పన్నం కావడంతో పోలీసు అధికారుల సహకారంతో ఆక్రమణలు తొలగించామని కమిషనర్ రాజు సమాధానం ఇవ్వగా.. చిరు వ్యాపారులకు దుకాణాలు నిర్మించి కేటాయించిన తర్వాతనే ఆక్రమణలు తొలగించాలన్నారు. తమ పార్టీ రాష్ట్రంలో అధికారంలో ఉంటే తాను చిరు వ్యాపారులకు దుకాణాలు నిర్మించి ఇచ్చేవాడినన్నారు. రాజకీయంగా తనను ఎదుర్కోలేక ఓటమి పాలైన కొందరు నాయకులు చీకటి రాజకీయాలు చేస్తూ తన ప్రతిష్ఠను దిగజార్చే కుట్ర చేస్తున్నారన్నారు. మున్సిపల్ సిబ్బంది, బీజేపీ నాయకులు ఉన్నారు.

ఫర్టిలైజర్ దుకాణాల తనిఖీ

రుద్రూర్: కోటగిరి, రుద్రూర్ మండలాల్లోని ఫర్టిలైజర్ దుకాణాలను శనివారం మండల వ్యవసాయాధికారులు రాజు, సాయికృష్ణ తనిఖీ చేశారు. దుకాణాల్లో ఎరువులు నిల్వలు ఎంత వరకు ఉన్నాయని ఆరా తీశారు. ఎక్కడైన ఎరువుల కొరత ఉన్నట్లయితే స్థానిక ఏఈవోల దృష్టికి తీసుకురావాలని రైతులను కోరారు. మండల వ్యవసాయ విస్తీర్ణాధికారులు వెంకటేష్, గౌస్ ఉన్నారు.

రుద్రూర్ పోలీస్ స్టేషన్..

రుద్రూర్: రుద్రూర్ పోలీస్‌స్టేషన్‌ను వార్షిక తనిఖీల్లో భాగంగా బోధన్ ఏసీపీ శ్రీనివాస్ శనివారం తనిఖీ చేశారు. స్టేషన్‌లో నమోదైన క్రైమ్ వివరాలు, కేసుల పురోగతి గూర్చి సిబ్బందితో మాట్లాడి తెలుసుకున్నారు. పోలీస్‌స్టేషన్‌కు వచ్చే బాధితులతో ఫ్రెండ్లీగా వ్యవహరించాలని సూచించారు. సీఐ కృష్ణ, ఎస్సై సాయన్న ఉన్నారు.

ప్రతి కుటుంబం వివరాలను సేకరించాలి



ఆర్మూర్ పట్టణంలో సర్వేను పరిశీలిస్తున్న మున్సిపల్ కమిషనర్ రాజు



మంగళ్‌పాడ్‌లో సర్వే సిబ్బందితో మాట్లాడుతున్న ప్రత్యేక అధికారి సాయాగౌడ్

ఆర్మూర్‌టౌన్: రాష్ట్ర ప్రభుత్వ చేపడుతున్న సమగ్ర కుటుంబ సర్వేలో ప్రతి కుటుంబం వివరాలను సేకరించి నమోదు చేసుకోవాలని మున్సిపల్ కమిషనర్ రాజు సిబ్బందికి సూచించారు. పట్టణంలోని 16వ వార్డులో శనివారం నిర్వహించిన సర్వేను ఆయన పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎన్యుమరేటర్లు వివరాలను సరిగా నమోదు చేయాలని, ఎటువంటి తప్పులు లేకుండా చూడాలని తెలిపారు. సూపర్‌వైజర్ లక్ష్మణ్, ఎన్యుమరేటర్లు రాజలింగం, ఉన్నారు.

ఎడపల్లి(బోధన్): మండలంలోని మంగళ్‌పాడ్ గ్రామంలో శనివారం ఇంటింటి సర్వేను మండలం ప్రత్యేక అధికారి సాయగౌడ్ పరిశీలించారు. మండలంలో సుమారు 40% శాతం సర్వే కావడంపై సాయగౌడ్‌తోపాటు ఎంపీడీవో శంకర్‌నాయక్ అసంతృప్తి వ్యక్తం చేశారు. ఇప్పటికైనా సర్వేను వేగవంతం చేయాల్సిన అవసరం ఉందని సిబ్బందికి తెలిపారు. కార్యదర్శి రామిరెడ్డి, బిల్ కలెక్టర్ పద్మావతి, సిబ్బంది కుంట సంతోష్ తదితరులు పాల్గొంటున్నారు.

కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి



పెర్కిట్‌లో సిబ్బందితో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ కిరణ్‌కుమార్

పెర్కిట్: రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని అదనపు కలెక్టర్ కిరణ్‌కుమార్ అన్నారు. పెర్కిట్‌లో పెర్కిట్ సొసైటీ, మెప్మా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాలను శనివారం ఆయన పరిశీలించారు. ఈసందర్భంగా కిరణ్ మాట్లాడుతూ.. రైతులు పండించిన పంటను దళారులకు విక్రయించవద్దని, ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించాలన్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని సిబ్బందికి సూచించారు. ఆర్మూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ సాయిబాబాగౌడ్, సొసైటీ చైర్మన్ భోజారెడ్డి, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

ఆధ్యాత్మికం..

అయ్యప్ప స్వామికి ప్రత్యేక పూజలు

ఆర్మూర్‌టౌన్: పట్టణంలోని నవనాథసిద్ధుల గుట్టపై గల అయ్యప్ప స్వామి ఆలయంలో ఆలయ ధర్మకర్త, మున్సిపల్ చైర్‌పర్సన్ వన్నెల్‌దేవి లావణ్య–అయ్యప్ప శ్రీనివాస్ కుటుంబ సభ్యులు శనివారం అయ్యప్ప స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అయ్యప్ప స్వాములకు బిక్షను ప్రారంభించారు. గురు స్వామి నగేష్ శర్మ, మార్కెట్ కమిటి చైర్మన్ సాయిబాబాగౌడ్, భారత్‌గ్యాస్ సుమన్, కొంతం మురళీ పాల్గొన్నారు.

ముగిసిన కాకడ హారతి

రుద్రూర్: మండల కేంద్రంలోని పాండురంగ విఠలేశ్వర స్వామి ఆలయంలో గత నెల రోజులుగా కొనసాగుతున్న కాకడ హారతి ప్రత్యేక కార్యక్రమం శనివారం ముగిసింది. ఈసందర్భంగా భక్తులు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్నదానం ఏర్పాటు చేశారు.



వైభవంగా గంగాహారతి

రెంజల్(బోధన్): శ్రీ లింగేశ్వర ఆశ్రమ వ్యవస్థాపకుడు పిట్ల కృష్ణ మహారాజ్ మల్లారంలోని ఆశ్రమం నుంచి కందకుర్తి వరకు శనివారం పాదయాత్రగా వచ్చారు. ఈ సందర్భంగా పలు గ్రామాల్లోని భక్తులు భజనలు చేస్తు ఆయనకు స్వాగతం పలికారు. కందకుర్తి గ్రామం నుంచి గోదావరి ఒడ్డున గల పుష్కరక్షేత్రం వరకు మహిళా భక్తులు మంగళహారతులతో, పూలతో స్వాగతం పలికారు. అనంతరం పుష్కరక్షేత్రంలో మహా గంగాహారతి నిర్వహించారు. అనంతరం స్వామిజీ ప్రవచించారు. అయోధ్య సీతారాంత్యాగి మహారాజ్‌తో కలిసి నది వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు.





ఉద్యోగం చేస్తూనే మరో కొలువు



గున్నాల నరేశ్, డొంకేశ్వర్



విజయరామరాజు, బెజ్జోరా



తోట ప్రణన్య, చౌట్‌పల్లి

డొంకేశ్వర్(ఆర్మూర్): ప్రభుత్వ ఉద్యోగం ఉండగానే గ్రూప్–4లో మరో ప్రభుత్వ ఉద్యోగాన్ని సాధించాడు డొంకేశ్వర్ వాసి గున్నాల నరేశ్. ఈయన గత ఐదేళ్లుగా పంచాయతీ కార్యదర్శిగా పని చేస్తున్నాడు. ఈ ఉద్యోగం చేస్తూనే గ్రూప్–4 పరీక్ష రాయగా.. వైద్యారోగ్య శాఖలో జూనియర్ అసిస్టెంట్‌గా ఎంపికయ్యాడు. ఈసందర్భంగా తోటి పంచాయతీ కార్యదర్శులు ఆయనకు శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు.

మారంపల్లి యువకుడు..

డొంకేశ్వర్ మండలం మారంపల్లి గ్రామానికి చెందిన యువకుడు గజం రాజు గ్రూప్–4 ఫలితాల్లో సత్తాచాటి, రెవెన్యూ శాఖలో జూనియర్ అసిస్టెంట్‌గా ఎంపికయ్యాడు. కాగా కొన్ని రోజుల క్రితమే బ్యాంక్ క్లర్క్‌గా ఉద్యోగం సాధించగా, ఇప్పుడు గ్రూప్–4లో కొలువును కొట్టాడు.

మోర్తాడ్(బాల్కొండ): భీమ్‌గల్ మండలం బెజ్జోరాకు చెందిన విజయరామరాజు బీటెక్ చదివి ఎంబీఏ చేస్తుండగానే 2018లో సివిల్ కానిస్టేబుల్‌గా ఎంపికయ్యారు. ప్రస్తుతం వేల్పూర్ పోలీసు స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న ఆయన గ్రూప్–4 పరీక్ష రాసి, రెవెన్యూ శాఖలో జూనియర్ అసిస్టెంట్‌గా ఎంపికయ్యారు.


కమ్మర్‌పల్లి మండలం చౌట్‌పల్లికి చెందిన తోట ప్రణన్య ఇటీవల ఏఆర్ కానిస్టేబుల్‌గా ఎంపికయ్యారు. శిక్షణలో ఉండగా గ్రూప్ 4 పరీక్షలకు ప్రిపేరై, పరీక్ష రాసి, ప్రతిభ చూపడంతో వార్డు అధికారి పోస్టుకు ఎంపికయ్యారు. దీంతో వీరి కృషి ఎంతో మందికి స్ఫూర్తిదాయకంగా మారిందని చెప్పవచ్చు.

నలంద విద్యార్థుల ప్రతిభ



పెర్కిట్: ఈ అభ్యస్ ఐఐటీ అకాడమీ హైదరాబాద్ ఇటీవల నిర్వహించిన ఆర్యభట్ట మెంటల్ ఎబిలిటీ పరీక్షలో మామిడిపల్లిలోని నలంద హైస్కూల్ విద్యార్థులు పాల్గొని ప్రతిభ కనబర్చినట్లుకరస్పాండెంట్ ప్రసాద్ తెలిపారు.రాష్ట్రస్థాయిలో ర్యాంకులు సాధించిన విద్యార్థులకు సర్టిఫికెట్స్‌లను అందజేశారు. అనంతరం పాఠశాల ప్రిన్సిపాల్ సాగర్, ఉపాధ్యాయులు సతీష్, సందీప శారద విద్యార్థులను అభినందించారు.

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లిష్



పీవీఆర్ మల్టీప్లెక్స్ (ఆర్మూర్)

స్క్రీన్-1 –	మట్కా(తెలుగు) -9.40 లక్కీ భాస్కర్ (తెలుగు) - 1.05 7.35 - క (తెలుగు) -4.20 అమరన్(తెలుగు) - 10.50
స్క్రీన్-2 –	డమ్మీ మూవీస్ -3.00 5.30 8.00 10.30
స్క్రీన్-3 –	కంగువ (తెలుగు)-12.00 3.20 6.40 10.00
స్క్రీన్-4 –	అమరన్(తెలుగు)-11.30 మట్కా(తెలుగు)-3.00,6.25,9.50

ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

స్క్రీన్-1	మట్కా (తెలుగు)-10.25,4.35, 10.40 లక్కీ భాస్కర్(తెలుగు)-1.40,7.35
స్క్రీన్-3	అమరన్(తెలుగు)-1.25 7.25

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్-1	కంగువ 3డీ (తెలుగు)-9.30,12.50, 4.10,7.30,10.50
స్క్రీన్-2	మట్కా(తెలుగు)-12.10,3.35,7.00, 10.25
స్క్రీన్-3	అమరన్(తెలుగు)- 9.50 సింగం అగైన్ (హిందీ)-1.20 లక్కీ భాస్కర్ -4.30,7.45,11.00
స్క్రీన్ -4	భూల్ భులయ్యా (హిందీ)=12.35 క(తెలుగు)-4.00 అమరన్(తెలుగు)-7.15 10.45
లలితామహల్	దేవర పార్ట్-1 (తెలుగు)
దేవి	మట్కా (తెలుగు)
నటరాజ్	అమరన్(తెలుగు)
విజయ్	కంగువ 3డీ (తెలుగు)

మాంసం ధరలు

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్స్‌డ్	200
		లైవ్	140
స్కిన్‌లెస్	240	మటన్	800

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	77,100	వెండి(కిలో)	93,000
22 క్యారెట్స్	71,132		

– నిజామాబాద్ బిజినెస్

సంక్షిప్తం

విద్యార్థుల విహారయాత్ర

పెర్కిట్: మామిడిపల్లిలోని లిల్లీపుట్ పాఠశాల విద్యార్థులు శనివారం విహారయాత్రకు బాసర వెళ్లారు. సరస్వతీ ఆలయంలో అమ్మవారిని దర్శించుకున్నారు. అలాగే అలీసాగర్, సారంగాపూర్, ఉత్తర తిరుపతితోపాటు వివిధ ప్రాంతాలను సందర్శించారు. కరెస్పాండెంట్ రామకృష్ణ, ప్రిన్సిపాల్ దాసు,ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

చెరువుల్లో చేపపిల్లల విడుదల

రుద్రూర్: పోతంగల్ మండలంలోని నాలుగు చెరువుల్లో శనివారం మత్స్యశాఖ ఆధ్వర్యంలో సరాఫరా చేసిన 85వేల చేప పిల్లలను స్థానిక అధికారులు విడుదల చేశారు.తహసీల్దార్ మల్లయ్య, ఏవో నిశిత, మార్కెట్ కమిటీ చైర్మన్ హన్మంతు, మాజీ ఎంపీపీ పుప్పాల శంకర్, సింగిల్ విండో చైర్మన్ శాంతీశ్వర్ పటేల్, మాజీ సర్పంచ్ వర్ని శంకర్ పాల్గొన్నారు.

మహా ధర్నాకు తరలిన ఉద్యోగులు

బోధన్: హైదరాబాద్‌లోని ఇందిరాపార్కు వద్ద సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం చేపట్టిన మహాధర్నాకు శనివారం బోధన్ నుంచి ఆ శాఖ ఉద్యోగులు ప్రత్యేక వాహనాల్లో తరలి వెళ్లారు. ఉద్యోగులు యూసుఫ్, బాబు, విజయ, రేఖ,గంగాధర్, అర్వింద్, భూపేందర్ తదితరులు ఉన్నారు.

బోల్తాపడ్డ అంబులెన్స్



ఎడపల్లి: మండలంలోని ఎంఎస్‌సీ ఫారం గ్రామం వద్ద శనివారం అతివేగంగా వెళ్తున్న ఓ అంబులెన్స్ బోల్తాపడింది. వెంటనే స్థానికులు ఘటన స్థలానికి చేరుకొని అంబులెన్సు డ్రైవర్ అరుణ్‌ను కాపాడారు. అతడికి స్వల్ప గాయాలయ్యాయి. రోగులను నిజామాబాద్‌లోని ఓ ఆస్పత్రివద్ద వదిలిపెట్టి బోధన్‌కు తిరిగివెళ్తుండగా ప్రమాదం జరిగినట్లు సమాచారం.

కొడాలి కిశోర్‌కు సన్మానం

బోధన్: పట్టణంలోని ఇందూర్ విద్యాసంస్థల అధినేత, తెలంగాణ ప్రయివేట్ రికగ్నైజ్డ్ స్కూల్ మేనేజ్‌మెంట్ అసోసియేషన్(ట్రస్మా) జిల్లా అధ్యక్షుడిగా ఎన్నికైన కొడాలి కిషోర్‌ను శనివారం పీడీఎస్‌యూ(ఎస్) జిల్లా అధ్యక్షుడు బాల్‌రాజ్, నాయకులు ఘనంగా సన్మానించారు. డివిజన్ నాయకులు సాయికుమార్, నాగరాజు, శ్రీకాంత్ పాల్గొన్నారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ

ఎడపల్లి(బోధన్): మండల కేంద్రంలో పలు బాధిత కుటుంబాలకు శనివారం సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను స్థానిక కాంగ్రెస్ నాయకులు పంపిణీ చేశారు. మండల పార్టీ అధ్యక్షుడు పులి శ్రీనివాస్, నాయకులు బంజ కామప్ప, బొబ్బిలి శ్రీనివాస్, ఆరే రాజు, రవీందర్‌రెడ్డి, ఇర్ఫాన్, సంజీవ్ ఉన్నారు.

నవీపేట మండలంలో..

నవీపేట: మండలంలోని పలు బాధిత కుటుంబాలకు శనివారం సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను స్థానిక కాంగ్రెస్ నాయకులు అందజేశారు. నాయకులు శ్రీనివాస్‌గౌడ్, రాజేంద్రకుమార్‌గౌడ్, నాయకులు భగవాన్, గోపాల్, సాయిబాబ పాల్గొన్నారు.

ఘనంగా జాతీయ పత్రిక దినోత్సవం

నవీపేట: మండల కేంద్రంలోని లిటిల్ ఫ్లవర్ హైస్కూల్‌లో శనివారం జాతీయ పత్రిక దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా పాఠశాల ఆవరణలో మొక్కలు నాటిన అనంతరం స్థానిక విలేకరులను పాఠశాల యాజమాన్యం సన్మానించింది. ఎంపీడీవో నాగనాథ్, ఎంఈవో అశోక్, భూమయ్య, శివకుమార్, హన్మాండ్లు, ప్రిన్సిపాల్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

పశువైద్య శిబిరం

రుద్రూర్: మండలంలోని సులేమాన్‌నగర్‌లో శనివారం పశువైద్య శిబిరం నిర్వహించారు. ఈసందర్భంగా పశుగణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఉచితంగా మందులు పంపిణీ చేశారు. పశువులకు పలు చికిత్సలు చేశారు. కోటగిరి మండల పశువైద్యాధికారి సురేష్, వెటర్నరి అసిస్టెంట్ సాయి రాజ్, తిరుపతి, హన్మాండ్లు, గోపాల మిత్రలు తదితరులు పాల్గొన్నారు.